WANTED

**జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.**

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

**సంప్రదించాల్సిన నెంబర్లు:**
**9492580091**

Facebook.varadhinews

# వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి:1
సంచిక:20
సోమవారం,
23.09.2024



## 4 రోజులు భారీ వర్షాలు..

- పలు జిల్లాల్లో ఈదురుగాలులు
- ఉరుములు, మెరుపుతో వర్షం పడే చాన్స్
- ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

2 లో

## మెగాస్టార్‌కు అరుదైన గౌరవం..

- గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు
- 24 వేల డ్యాన్స్ మూమెంట్స్ చేసిన నటుడిగా గుర్తింపు
- అమీర్ ఖాన్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్న చిరు

2 లో




# ప్రజల్లో ఉన్న వారికే జిల్లా అధ్యక్ష పదవులు

## బీసీ కులగణన ఖచ్చితంగా జరగాల్సిందే

### ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- దేశంలో నాలుగోసారి పట్టుకు మోదీ ప్రయత్నాలు
- జమిలి ఎన్నికల ప్లాన్ అందుకోసమే
- 27 రోజుల్లో రుణమాఫీ చేసిన ఘనత మనదే
- ప్రతిపక్షం తప్పుడు ఆరోపణలు చేస్తోంది
- ఇన్‌చార్జ్ మంత్రులు వారానికి రెండు సార్లు జిల్లాల్లో పర్యటించాలి

**సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు**



*నరేంద్ర మోదీని ఓడించాల్సిన చారిత్రాత్మక అవసరం ఉన్న సమయంలో పీసీసీ చీఫ్‌గా మహేశ్ గౌడ్ బాధ్యత చేపట్టారని రేవంత్‌రెడ్డి అన్నారు. బీసీ కులగణన చేయాలన్నది రాహుల్ గాంధీ బలమైన ఆలోచనని పేర్కొన్నారు. రాహుల్ ఆలోచన మేరకు బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులను నియమించామని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలంటే కచ్చితంగా జనాభాను లెక్కించాల్సిందేనని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలుపై ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేశామని రేవంత్‌రెడ్డి తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పును పూర్తిగా అధ్యయనం చేసి, ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందన్నారు.*

**వారధి, స్టేట్ బ్యూరో:**

పీసీసీ అధ్యక్షుడిగా తన ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని, లోక్‌సభ ఎన్నికల్లో సీట్లు గెలిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సీఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మహేశ్ కుమార్ గౌడ్‌ను తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా నియమించినందుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలుపుతు సీఎల్పీ ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నదని అయన చెప్పారు. ప్రభుత్వం కార్యక్రమాలను పార్టీ నాయకత్వం ప్రజల్లోకి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి కోరారు. పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకు వెళ్లాలని చెప్పారు. ప్రజల్లో ఉన్న వారికే జిల్లా అధ్యక్ష పదవులు ఇవ్వాలని పీసీసీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పార్టీ అనుబంధ విభాగాల్లో పనిచేసిన 36 మందికి నామినేటెడ్ పోస్టులు ఇచ్చామని గుర్తు చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసినందుకే వారికి పదవులు ఇచ్చామని చెప్పారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా అవకాశాలు వస్తాయని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

దేశంపై నాలుగోసారి పట్టు సాధించడానికి మోదీ ప్రయత్నాలు చేస్తున్నాడని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. నాలుగోసారి గెలవడం కోసమే జమిలీ ఎన్నికలు తీసుకువస్తున్నారని విమర్శించారు. జమిలి ఎన్నికలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. తొమ్మిది నెలల్లో ఒక్క రోజు కూడా తాను సెలవు తీసుకోలేదన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకులకు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం 27 రోజుల్లో 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రైతు రుణ విముక్తి కావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు తీసుకురాబోతున్నామని, రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డు ఇస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడున్నా రేషన్ తీసుకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. అధికారం కోల్పోయిన అసహనంలో ప్రతిపక్షం తప్పుడు ప్రచారం చేస్తోందని రేవంత్ ఆరోపించారు. ఇంచార్జ్ మంత్రులు వారానికి రెండు సార్లు జిల్లాల్లో పర్యటించాలని సూచించారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి కచ్చితంగా అవకాశాలు వస్తాయని భరోసా ఇచ్చారు.



## సీఎల్పీ సమావేశంలో గాంధీ ఉండటం మీరు చూశారా?

- ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కు లేదు
- మంత్రి శ్రీధర్ బాబు సంచలన వ్యాఖ్యలు
- నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుంది
- శ్రీధర్‌బాబు వ్యాఖ్యలకు హరీష్ రావు కౌంటర్

**వారధి, స్టేట్ బ్యూరో:**

సీఎల్పీ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానించామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులు

2 లో



## రన్నింగ్ బస్సులో మహిళపై రేప్..

- చంపుతానని బెదిరించి లైంగిక దాడి
- 4 రోజుల తర్వాత వెలుగులోకొచ్చిన ఘటన
- చౌటుప్పల్ పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు
- కూకట్‌పల్లి స్టేషన్‌కు కేసు బదిలీ

2 లో



## సాహసానికి మారు పేరు విశ్వకర్మలు

- సంప్రదాయాలు, వృతి నైపుణ్యం కొనసాగిద్దాం
- విశ్వకర్మలకు సంపూర్ణ సహకారం అందిస్తా
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

2 లో



## అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా..

### మూడు చోట్ల భారీగా కూల్చివేతలు

- 8 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- మా నష్టానికి బాధ్యులెవరు..? కంటతడి పెట్టుకున్న బాధితులు
- సామాన్లు తెచ్చుకునేందుకు టైమ్ ఇవ్వలేదని ఆగ్రహం

2 లో

## రాష్ట్రంలో త్వరలో కొత్త పార్టీ..

- బీసీ నినాదంతో పురుడుపోసుకునే అవకాశం
- భారీ ఉద్యమంతో ప్రజల ముందుకు
- కుల గణన ప్రకారం రిజర్వేషన్లు పెంచాలి
- రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య సంచలన వ్యాఖ్యలు

**వారధి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతో పాటు ఎంఐఎం, టీజేఎస్, కమ్యూనిస్ట్ లాంటి పార్టీలు ఉండగా.. ఇంకా చిన్న చిన్న పార్టీలు చాలానే ఉన్నాయి. కాగా.. ఇప్పుడు మరో కొత్త రాజకీయ పార్టీ పురుడుపోసుకునే అవకాశం ఉంది. అది కూడా బీసీ నినాదంతో రానున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు.. రాజ్యసభ ఎంపీ,

2 లో





## జమిలి అంటే భయమెందుకు?

- వన్ నేషన్ వన్ ఎలక్షన్ అన్నది కొత్తేమీ కాదు
- ప్రతి అంశాన్ని రాజకీయడం చేయడం కాంగ్రెస్‌కు అలవాటే
- జమిలి ఎన్నికలకు సీఎం సహకరించాలి
- ఎంపీ డీకే అరుణ

**వారధి, స్టేట్ బ్యూరో:**

జమిలి ఎన్నికలంటే.. ప్రతిపక్షాలకు అంత జంకు ఎందుకని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. సికింద్రాబాద్ పరిధిలో ఆదివారం చేపట్టిన

2 లో

## రేవంత్ పదవి పోవడం పక్కా..!



- కాంగ్రెస్ ప్రభుత్వంలో కేసీఆర్ అభిమానులు
- ప్రభుత్వం ఏం చేసినా మాకు తెలుస్తుంది
- సీఎం కుర్చీ కోసం రెడీగా ఉన్న పొంగులేటి
- ముచ్చర్ల ఫోర్త్ సిటీ కాదు.. ఫోర్ బ్రదర్స్ సిటీ
- సీఎం కుటుంబ సభ్యుల అవినీతి తేలుస్తాం
- నేను చెప్పింది తప్పైతే రాజకీయాలు వదిలేస్తా
- హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా..?
- మంత్రి పొంగులేటికి కేటీఆర్ సవాల్

**వారధి, స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్ ప్రభుత్వంలో బీఆర్ఎస్ పార్టీ అభిమానులు ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ప్రభుత్వంలో ఏం జరిగినా తమకు తెలుస్తుందని చెప్పారు తప్పకుండా అన్నీ బయటకు వస్తాయని, అన్నీ బయట పెడతామని కేటీఆర్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. రేవంత్ రెడ్డి పదవిని లాక్కోడానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రయత్నిస్తున్నారని అన్నారు. మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప ఉద్యోగాలు పోయినట్లే రేవంత్ కూడా తన ఉద్యోగం

2 లో

## తెలంగాణ నెక్స్ట్ సీఎం బీసీనే..

- రాష్ట్రం బీసీ రాజ్యంగా మారబోతోంది
- బీసీ కులగణన చేయించే బాధ్యత నాది
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కీలక వ్యాఖ్యలు

2 లో



# మెగాస్టార్‌కు అరుదైన గౌరవం..

- గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు
- 24 వేల డ్యాన్స్ మూమెంట్స్ చేసిన నటుడిగా గుర్తింపు
- అమీర్ ఖాన్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్న చిరు

**వారధి, స్టేట్ బ్యూరో:**



మెగాస్టార్ చిరంజీవికి మరో అరుదైన గౌరవం దక్కింది. వరల్డ్ ఫేమస్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. 156 సినిమాల్లో 537 పాటల్లో 24 వేల డ్యాన్స్ మూమెంట్స్ చేసిన నటుడిగా రికార్డ్‌లోకెక్కారు. మెగాస్టార్ చిరంజీవికి అవార్డులు కొత్తేం కాదు. నంది అవార్డుల నుంచి పద్మ విభూషణ్ వరకూ ఎన్నో అవార్డులను అందుకున్నారు. అయితే ఇంకోసారి తెలుగువారు గర్వించేలా చేశారు చిరంజీవి. తాజాగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి చిరంజీవి ఎక్కారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్‌ను బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ చిరుకి అందించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. క్యారెక్టర్ నటుడిగా, ప్రతినాయకుడిగా సినిమాల్లోకి అడుగుపెట్టిన చిరంజీవి తర్వాత స్వయంకృషితో ఒక్కో మెట్టు అధిరోహిస్తూ మెగాస్టార్ గా అవతరించారు. ప్రపంచవ్యాప్తంగా అసంఖ్యాక స్థాయిలో అభిమాన గణాన్ని సంపాదించుకున్నారు. చిరంజీవి సినిమా అంటే ఇంటిల్లిపాదీ వెళ్లి మరీ చూస్తారు. తెలుగు సినీ పరిశ్రమలో 40 సంవత్సరాల కాలంలో సుప్రీంహీరో స్థాయి నుంచి మెగాస్టార్ కు చేరుకున్న చిరు ఖాతాలో లేని రికార్డులు లేవంటే అతిశయోక్తి కాదు. చిరంజీవి తన సినిమాల్లో నృత్యాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. మంచి మంచి నృత్యాలతో, విభిన్నమైన స్టెప్పులతో అలరించారు. పసివాడి ప్రాణం సినిమాతో బ్రేక్ డ్యాన్స్ ను పరిచయం చేశారు. కొండవీటి దొంగ సినిమాల్లో స్లోమోషన్ మూమెంట్స్ ప్రవేశపెట్టారు. డ్యాన్స్ అంటే చిరంజీవి, చిరంజీవి అంటే డ్యాన్స్ అనేలా తెలుగు సినిమాకు పర్యాయపదంలా మారారు. 1978లో సెప్టెంబర్ 22న చిరంజీవి తొలి సినిమా రిలీజ్ అయింది. తొలి సినిమా రిలీజ్ డేట్ రోజే గిన్నిస్ బుక్‌లో చోటు దక్కింది. హైదరాబాద్‌లో జరిగిన ఈ ఈవెంట్‌కు చిరంజీవి కుటుంబ సభ్యులు, మెగా హీరోలు సాయిధరమ్ తేజ్, వరుణ్ తేజ్ పాల్గొన్నారు. నిర్మాతలు అల్లు అరవింద్, సురేశ్ బాబు, సీనియర్ డైరెక్టర్ రాఘవేంద్రరావు, డైరెక్టర్ బాబీ తదితరులు హాజరయ్యారు. ఈ విషయం ఇప్పటికే సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. చిరుకి గిన్నిస్ రికార్డు దక్కడంపై ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. మెగాస్టార్‌కి శుభాకాంక్షలు చెబుతూ పోస్టులు పెడుతున్నారు. మెగాస్టార్ చిరంజీవి హ్యాష్‌ట్యాగ్ ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉంది. "నేను ఎదురు చూడని గొప్ప గౌరవం ఇది. నటన కంటే డ్యాన్స్‌పై నాకు ఉన్న ఇష్టమే గిన్నిస్ రికార్డ్ రావడానికి కారణం అనుకుంటా. డ్యాన్స్ అనేది నాకు ఎక్స్‌ట్రా క్వాలిఫికేషన్. కొరియోగ్రాఫర్స్ వల్ల కూడా నా డ్యాన్స్‌లకు క్రేజ్ పెరిగింది. డ్యాన్స్‌కు అవార్డు వచ్చినందుకు సంతోషం" అని అవార్డ్ అందుకున్నాక చిరంజీవి వ్యాఖ్యానించారు. ఇక ఈ ఏడాది మొదట్లో దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్‌ను చిరంజీవి అందుకున్నారు.



# 4 రోజులు భారీ వర్షాలు..

**వారధి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలోని పలు జిల్లాల్లో 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఐఎండీ వెల్లడించింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే ఛాన్స్ ఉందని అంచనా వేసింది. అటు హైదరాబాద్‌లో కూడా పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

23వ తేదీన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణ్‌పేట జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని ఐఎండీ హైదరాబాద్ స్పష్టం చేసింది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరించింది.

24వ తేదీ.. ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, జనగాం, సిద్దిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణ్‌పేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది.

25వ తేదీన.. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురవనున్నాయి. ఈ జిల్లాల్లో వర్షాలు కురిసే సమయంలో.. 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరించింది.

26వ తేదీన.. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరించింది.

# సీఎల్పీ సమావేశంలో గాంధీ ఉండటం మీరు చూశారా?

**తరువాయిభాగం**



సమన్వయంతో ఎలా ముందుకు వెళ్లాలనేది మాట్లాడుకున్నామని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌లో శాసనసభాపక్ష(సీఎల్పీ) సమావేశం జరిగింది. సమావేశం ముగిసిన అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే నైతికహక్కు బీఆర్ఎస్‌కు లేదని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. ఎన్నికల సందర్భంగా తాము ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అరికెపూడి గాంధీ నియోజకవర్గంలో సీఎం సమావేశం జరగ్గా ఆయన మర్యాదపూర్వకంగా సీఎంను కలిసేందుకు వచ్చారని స్పష్టం చేశారు. సిద్దిపేటలో సీఎం సమావేశం జరిగితే హరీశ్‌రావు కలవలేదా అని ప్రశ్నించారు. సీఎల్పీ సమావేశంలో అరికెపూడి గాంధీ ఉండటం మీరు చూశారా అని శ్రీధర్ బాబు మీడియాను ప్రశ్నించారు. అనంతరం మంత్రి శ్రీధర్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు కౌంటర్ అటాక్ ఇచ్చారు. మంత్రి శ్రీధర్‌బాబు మాటలు నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్నట్లు ఉన్నాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కండువా కప్పి దేవుడి కండువా అని బుకాయిస్తారని హరీశ్ విమర్శించారు. సీఎల్పీ సమావేశానికి హాజరైతే మర్యాదపూర్వక కలయిక అంటారేంటని అడిగారు.

# సాహసానికి మారు పేరు విశ్వకర్మలు

**వారధి న్యూస్, హైదరాబాద్:**



విశ్వకర్మలు సాహసానికి మారుపేరని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం నాడు హైదరాబాద్‌లో జరిగిన విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞమహోత్సవ కార్యక్రమానికి ఎంపీ ఈటల హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విశ్వకర్మలు మన సంప్రదాయాలు, వృత్తి నైపుణ్యం కొనసాగిద్దామన్నారు. బ్రహ్మాండమైన ఆత్మగౌరవ భవనం ఉప్పల్‌లో నిర్మించుకుంటున్నామని.. హైదరాబాద్‌కి ఎవరొచ్చినా ఇదొక అడ్డాగా ఉండాలన్నారు. మానవుడికి అవసరమైన అన్నీ కల్పించిన వాడు విశ్వకర్మ. కూడు గుడ్డ నీడ అందించారని తెలిపారు. వ్యవసాయానికి అవసరం అయిన పనిముట్లు అన్నీ తయారుచేసిన వారు విశ్వకర్మలు అన్నారు. ఇళ్ళు కట్టించి నీడ నిచ్చారని తెలిపారు. మగ్గాన్ని తయారు చేసి గుడ్డ నేయడానికి ఉపయోగపడ్డవారని.. కానీ ఆధునిక యంత్రాల వల్ల ఉపాధిని కోల్పోయి.. ఆత్మహత్యలు చేసుకొనే స్థాయికి వెళ్ళిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

బాధలో ఉండి దుఃఖాన్ని అనుభవిస్తున్న వారిని గుర్తించి వారికి అండగా ఉండే ప్రయత్నం చేద్దామన్నారు. హైదరాద్‌లో నిర్మించే కేంద్రం అందుకోసం పనిచేయాలన్నారు. ఈ కులంలో బాగా ఎదిగిన వారు మిగతావారికి సాయం అందించాలన్నారు. ఉప్పల్ భగాయత్ ఉండే కేంద్రం అందరికీ భరోసా కలిపించే వేదిక కావాలన్నారు. తన సంపూర్ణ సహకారం విశ్వకర్మలకు ఉంటుందని తెలిపారు. తాను మీ బిడ్డగా ఉంటానని ఈటల తెలిపారు. హుజురాబాద్ ఎన్నికల్లో, మల్కాజ్‌గిరి ఎన్నికల్లో మీరందరూ తనకు మద్దతు ఇచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటచారి, రవి ప్రశాంత్, రామకృష్ణ, సూర్యప్రకాశ్ చారి, మదన్ మోహన్, కృష్ణమా చారి, రాఘవ చారి, లక్ష్మాచారి, గణేష్ చారి, వేణుగోపాల్, సతీష్, జంగాచారి తదితరులు పాల్గొన్నారు.

# జమిలి అంటే భయమెందుకు?

**తరువాయిభాగం**



బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ప్రతి అంశాన్ని రాజకీయం చేయడం కాంగ్రెస్‌కు అలవాటేనని ఆమె చురకలంటించారు. 2019 నుంచి జమిలి ఎన్నికలపై చర్చ సాగుతోందని, వన్ నేషన్.. వన్ ఎలక్షన్ అనేది కొత్తేమీ కాదన్నారు. అధికార పార్టీ నిర్ణయాలను వ్యతిరేకించడం ప్రతిపక్షాలకు అలవాటేనని ఎద్దేవాచేశారు. అభివృద్ధి జరగాలంటే జమిలి ఎన్నికలకు సహకరించాలని సీఎం రేవంత్‌కు కౌంటర్ ఇచ్చారు. పార్టీ వేరు అని రేవంత్ రాజకీయం చేయడం సరికాదన్నారు. ఒకేసారి ఎన్నికలు జరిగితే అభివృద్ధి ఎక్కువగా జరిగే చాన్స్ ఉందన్నారు. గతంలో 2014 వరకు రాష్ట్రంలోనూ ఒకేసారి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరిగాయని డీకే అరుణ గుర్తుచేశారు.

# రన్నింగ్ బస్సులో మహిళపై రేప్..

**వారధి, స్టేట్ బ్యూరో:**

రన్నింగ్ బస్సులో ప్రయాణిస్తున్న వివాహితపై లైంగిక దాడి జరిగింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రైవేటు ట్రావెల్ బస్సులో ప్రయాణిస్తున్న వివాహిత మహిళపై.. బస్సు క్లీనర్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటన ఈ నెల 18న జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సామర్లకోటకు చెందిన మహిళ (28) హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో నివాసం ఉంటుంది. అక్కడే పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో స్వగ్రామానికి వెళ్లేందుకు ఈ నెల 18న కూకట్‌పల్లిలో ఓ ప్రైవేటు ట్రావెల్ బస్సు ఎక్కింది. అదేరోజు రాత్రి అక్కడి నుంచి బస్సు బయలుదేరింది.

**క్లీనర్ సీటు వద్దకు వచ్చి..**

కాసేపటి తర్వాత బస్సులో ఉన్న క్లీనర్.. ఆమె ఉన్న సీటు వద్దకు వచ్చాడు. బలవంతంగా ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. లైంగికదాడికి పాల్పడే సమయంలో ఆమె కేకలు వేసేందుకు ప్రయత్నించగా.. క్లీనర్ బెదిరించాడు. దీంతో ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో ఆ మహిళ ఉండిపోయింది. మహిళ మరుసటి రోజు సామర్లకోటలోని ఇంటికి చేరుకుంది.

**భయం.. భయంగా..**

భయం భయంగా ఉండటంతో.. కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చింది. ఏం జరిగిదని కుటుంబ సభ్యులు అడగ్గా.. బస్సులో జరిగిన ఘటన గురించి చెప్పింది. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను తీసుకొని చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసినట్టు సమాచారం.

**గతంలో కూడా..**

ఈ ఏడాది జులై 31న కూడా ఇలాంటి ఘటనే జరిగింది. ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సులో ఇద్దరు డ్రైవర్లు.. 26 ఏళ్ల యువతిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. బస్సు తెలంగాణలోని నిర్మల్ నుంచి హైదరాబాద్ మీదుగా ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లాకు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. చుట్టూ క్లాత్స్ పెట్టి.. యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డారు. వెంటనే తేరుకున్న యువతి డయల్ 100 కు ఫోన్ చేసింది. అంతకు ముందు కూడా ఇలాంటి ఘటనలు జరిగాయి.

# రేవంత్ పదవి పోవడం పక్కా..!

**తరువాయిభాగం**



కోల్పోబోతున్నాడని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**సీఎం కుటుంబ సభ్యుల అవినీతి తేలుస్తాం..**

తన బావమరిదికి అక్రమంగా టెండర్లు కట్టబెట్టిన వ్యవహారం రేవంత్ మెడకు చుట్టుకుంటుందని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తరచుగా చెబుతున్న ఫోర్త్ సిటీ కాదని.. ముచ్చర్ల ఫోర్ బ్రదర్స్ సిటీ అని ఆరోపించారు. పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపిన తమకు ఎక్కడ అవినీతి జరుగుతుందో తెలియదా? అని అన్నారు. కొడంగల్ లిఫ్ట్ కథ సహా.. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల అవినీతిని తేలుస్తామని కేటీఆర్ అన్నారు. బావమరిది వ్యవహారంలో ఇరికిపోయానని సీఎంకు కూడా తెలుసునని అన్నారు. చట్టాలే కాదు.. చుట్టరికాలు కూడా ప్రభుత్వ పెద్దలకు తెలియనట్లుందని కేటీఆర్ విమర్శించారు.

**అమృత్ టెండర్లు రద్దు చేయాల్సిందే..**

'నేను ఆరోపించిన దాంట్లో తప్పు జరగలేదని.. సిట్టింగ్ జడ్జితో విచారణ చేసి నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తా. నిన్న ఒక మంత్రి తప్పు జరిగిందని నిరూపిస్తే రాజీనామా చేస్తానని బిల్డప్ ఇచ్చారు. మంత్రికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రండి. మీరు, నేను హైకోర్టు సీజే దగ్గరకి పోదాం. వెంటనే సిట్టింగ్ జడ్జితోని ఎంక్వయిరీ చేయిద్దాం. సిట్టింగ్ జడ్జి గనుక ఇందులో తప్పులు ఎం జరగలేదు అంటే.. నేను రాజకీయ సన్యాసం చేస్తా. హైకోర్టు సీజే దగ్గరికి రాడానికి మంత్రికి ఇబ్బంది ఉంది అంటే.. డేట్, టైం ఫిక్స్ చేయండి. ఇద్దరం కలిసి కేంద్రంలో ఉండే సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ దగ్గరికి పోదాం. సీవీసీకి ఇద్దాం. ఒకటే చెప్తున్న మంత్రికి, ముఖ్యమంత్రికి.. ఇప్పటికైనా టెండర్లు రద్దు చేయండి' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# రాష్ట్రంలో త్వరలో కొత్త పార్టీ..

**తరువాయిభాగం**

కోల్పోబోతున్నాడని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**సీఎం కుటుంబ సభ్యుల అవినీతి తేలుస్తాం..**

తన బావమరిదికి అక్రమంగా టెండర్లు కట్టబెట్టిన వ్యవహారం రేవంత్ మెడకు చుట్టుకుంటుందని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తరచుగా చెబుతున్న ఫోర్త్ సిటీ కాదని.. ముచ్చర్ల ఫోర్ బ్రదర్స్ సిటీ అని ఆరోపించారు. పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపిన తమకు ఎక్కడ అవినీతి జరుగుతుందో తెలియదా? అని అన్నారు. కొడంగల్ లిఫ్ట్ కథ సహా.. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల అవినీతిని తేలుస్తామని కేటీఆర్ అన్నారు. బావమరిది వ్యవహారంలో ఇరికిపోయానని సీఎంకు కూడా తెలుసునని అన్నారు. చట్టాలే కాదు.. చుట్టరికాలు కూడా ప్రభుత్వ పెద్దలకు తెలియనట్లుందని కేటీఆర్ విమర్శించారు.

**అమృత్ టెండర్లు రద్దు చేయాల్సిందే..**

'నేను ఆరోపించిన దాంట్లో తప్పు జరగలేదని.. సిట్టింగ్ జడ్జితో విచారణ చేసి నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తా. నిన్న ఒక మంత్రి తప్పు జరిగిందని నిరూపిస్తే రాజీనామా చేస్తానని బిల్డప్ ఇచ్చారు. మంత్రికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రండి. మీరు, నేను హైకోర్టు సీజే దగ్గరకి పోదాం. వెంటనే సిట్టింగ్ జడ్జితోని ఎంక్వయిరీ చేయిద్దాం. సిట్టింగ్ జడ్జి గనుక ఇందులో తప్పులు ఎం జరగలేదు అంటే.. నేను రాజకీయ సన్యాసం చేస్తా. హైకోర్టు సీజే దగ్గరికి రాడానికి మంత్రికి ఇబ్బంది ఉంది అంటే.. డేట్, టైం ఫిక్స్ చేయండి. ఇద్దరం కలిసి కేంద్రంలో ఉండే సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ దగ్గరికి పోదాం. సీవీసీకి ఇద్దాం. ఒకటే చెప్తున్న మంత్రికి, ముఖ్యమంత్రికి.. ఇప్పటికైనా టెండర్లు రద్దు చేయండి' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కొత్త చర్చకు తెరతీశాయి. త్వరలో.. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఆర్ కృష్ణయ్య వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

బీసీల కోసం ప్రత్యేక రాజకీయ పార్టీ పెట్టాలనే డిమాండ్లు వస్తున్నాయని.. తప్పకుండా పార్టీ పెడతామని ఆర్ కృష్ణయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ పార్టీ పెట్టాలన్న ప్రతిపాదన ఎప్పటి నుంచో పరిశీలనలో ఉందని.. సరైన సమయం కోసం ఎదురు చూస్తున్నామని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో ఆదివారం (సెప్టెంబర్ 22న) రోజున.. అఖిలపక్ష, బీసీ కుల సంఘాల రాష్ట్ర సదస్సు నిర్వహించగా.. ఈ సదస్సుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో పాటు కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంత రావు, పలువురు బీసీ కులసంఘాల నాయకులు హాజరయ్యారు.

ఈ సమావేశంలో మాట్లాడిన ఆర్ కృష్ణయ్య.. గతంలో 10 మంది బీసీ నాయకులు పార్టీ పెట్టినా విజయవంతం కాలేకపోయారని.. ఈసారి తాము మాత్రం సరైన సమయం చూసి పెడతామని ప్రకటించారు. మరోవైపు.. కాంగెస్ ప్రభుత్వం.. తెలంగాణలో సమగ్ర కుల గణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.



# అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా..

**వారధి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. కూకట్‌పల్లి ప్రాంతంలో హైడ్రా కూల్చివేతలకు చేపట్టింది. భారీ పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. ఇటీవల సర్వే చేసి నోటీసులు ఇచ్చిన అధికారులు.. ఆదివారం ఉదయం కూల్చివేతలు ప్రారంభించారు. నల్ల చెరువు ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న భవనాలను హైడ్రా కూల్చివేసింది.

**16 నిర్మాణాలకు నోటీసులు..**

నల్ల చెరువు విస్తీర్ణం 27 ఎకరాలు ఉండగా.. ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో అక్రమంగా నిర్మాణాలు వెలిశాయి. వాటిని అధికారులు కూల్చివేశారు. ఇటీవల 16 నిర్మాణాలకు నోటీసులు ఇచ్చారు. వాటిని కూల్చివేస్తున్నట్టు తెలుస్తోంది. హైడ్రా కూల్చివేతల నేపథ్యంలో.. ఆ ప్రాంతంలో పోలీసులు భారీగా మోహరించారు. దాదాపు రెండు వారాల తర్వాత హైడ్రా కూల్చివేతలు మళ్లీ ప్రారంభమయ్యాయి. నివాసం ఉన్న భవనాలు మినహా.. నిర్మాణంలో ఉన్న భవనాలను అధికారులు కూల్చివేస్తున్నారు.

**7 ఎకరాలు కబ్జా..**

హైదరాబాద్ నగరం పరిసరాల్లో మొత్తం మూడు చోట్ల హైడ్రా కూల్చివేతలు స్టార్ట్ చేసింది. కూకట్‌పల్లి నల్ల చెరువులో ఎఫ్‌టీఎల్ నిర్మాణాలు నేలమట్టమయ్యాయి. నల్ల చెరువు విస్తీర్ణం మొత్తం 27 ఎకరాలు ఉండగా.. అందులో 7 ఎకరాలు కబ్జాకు గురైందని అధికారులు గుర్తించారు. బఫర్ జోన్‌లో 25 అపార్ట్‌మెంట్లు నిర్మించారు. ఆక్రమణదారులకు హైడ్రా అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. మొత్తం 16 నిర్మాణాలను అధికారులు కూల్చివేస్తున్నారు. అటు సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ ఏరియాలోని కృష్ణారెడ్డిపేటలోనూ హైడ్రా కూల్చివేతలు చేపట్టింది.

**సంగారెడ్డి జిల్లాపై ఫుల్ ఫోకస్..**

సంగారెడ్డి జిల్లాలోని చెరువుల ఆక్రమణలపై హైడ్రా ఫోకస్ పెంచింది. జిల్లాలోని అమీన్‌పూర్ మండలంలో పలు ప్రాంతాల్లోని ప్రభుత్వ భూముల్లో నిర్మించిన భవనాలు, ఆక్రమణలను హైడ్రా బృందం పరిశీలించింది. కృష్ణారెడ్డిపేటలో ప్రభుత్వ స్థలంలో నిర్మించిన 3 భవనాలను అధికారులు పరిశీలించారు. పూర్తి సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు.

**పరిశీలించిన తర్వాతిరోజే..**

అటు పటేల్‌గూడలోని సర్వే నంబర్ 12లో ఇళ్లను అధికారులు పరిశీలించారు. ఐలాపూర్ పరిధిలోకి వచ్చే కోర్టు పరిధిలోని భూముల్లో అక్రమ నిర్మాణాలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. భారీ అపార్ట్‌మెంట్లను, బీరంగూడ సంత పరిసరాల్లోని శంభునికుంటలోనూ ఆక్రమణలను హైడ్రా బృందం పరిశీలించింది. చెరువు విస్తీర్ణం, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ల హద్దులను గుర్తించింది. హైడ్రా అధికారులు పరిశీలించిన తర్వాతి రోజే.. కూల్చివేత చర్యలు ప్రారంభమయ్యాయి.

**కన్నీళ్లు పెట్టుకుంటున్న బాధితులు..**

హైడ్రా కూల్చివేతలపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ నష్టానికి బాధ్యులెవరంటూ కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. అధికారుల పైన అక్కడ స్థానికంగా వ్యాపారం చేసుకుంటున్న వారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కనీసం తమకు రెండు నెలల గడువైనా ఇవ్వాలంటూ కన్నీరు పెట్టుకున్నారు. అయినా హైడ్రా కనికరించలేదు. నా భార్య కడుపుతో ఉంది సామాన్లు తీసుకునే టైమ్ కూడా ఇవ్వరా అంటూ ఓ బాధితుడు వాపోతున్నా పట్టించుకోలేదు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలకు పాల్పడుతున్నారని, తమకు జరిగిన నష్టానికి బాధ్యులు ఎవరు అంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏవో చిన్నపాటి వ్యాపారాలు చేసుకుంటూ పొట్ట పోసుకుంటున్న తమను ఈ రకంగా నడిరోడ్డున పడేయడం భావ్యం కాదని వారు లబోదిబోమన్నారు. హైడ్రా అధికారులు కూల్చివేస్తున్న సమయంలో వ్యాపారాలు చేసుకుంటున్న వారు వారి షెడ్లలోని సామాన్లు బయటపెట్టుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు.

# తెలంగాణ నెక్స్ట్ సీఎం బీసీనే..

**వారధి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. తెలంగాణ సిద్ధించిన పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. అయితే.. ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం 20 ఏళ్లు తామే ఉంటామని కాంగ్రెస్ నేతలు చెప్తుంటే.. వచ్చే ఎన్నికల్లో మళ్లీ తామే వస్తామని బీఆర్ఎస్ నాయకులు ఇప్పటి నుంచే లెక్కలు వేసుకుంటున్నారు. కాగా.. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ మాత్రం ఓ అడుగు ముందుకేసి.. వచ్చే ఎన్నికల్లో ఎవరు సీఎం అవుతారన్నది కూడా చెప్పేస్తున్నారు. చెప్పేశారంటే.. డైరెక్టుగా పేరు రివీల్ చేయలేదు కానీ.. చిన్నగా క్లూస్ వదిలే ప్రయత్నం చేశారు. అయితే.. ఆదివారం రోజున (సెప్టెంబర్ 22న) హైదరాబాద్‌లో నిర్వహించిన అఖిలపక్ష, బీసీ కుల సంఘాల రాష్ట్ర సదస్సులో తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాట్లాడిన తీన్మార్ మల్లన్న.. 2028లో జరిగే ఎన్నికల్లో బీసీ నాయకుడే తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతారంటూ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం.. బీసీ రాజ్యంగా మారబోతుందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనతో పాటు.. సమగ్ర కులగణనను కాంగ్రెస్ సర్కారుతో చేయించే బాధ్యత తనదేనని తీన్మార్ మల్లన్న చెప్పుకొచ్చారు. ఒకవేళ అది జరగకపోతే.. అందుకు తానే బాధ్యత వహిస్తానని ప్రకటించారు. జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలనేది కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉద్దేశమని తీన్మార్ మల్లన్న చెప్పుకొచ్చారు.

తెలంగాణలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తే.. ఈడబ్ల్యూఎస్ రూపంలో ప్రమాదం ఉందని తీన్మార్ మలన్న వివరించారు. రాష్ట్రంలో మొదటగా.. ఈడబ్ల్యూఎస్ కోటాను నిర్ణయించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర జనాభాలో ఓసీలు 6.98 శాతం మాత్రమే ఉందన్నారు. ఈ లెక్కన.. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కింద నూటికి ఒకటి లేదా ఒకటిన్నర శాతం మాత్రమే దక్కాలని.. కానీ వాళ్లకు 10 శాతం దక్కుతుందని పేర్కొన్నారు.

వారధి
తెలుగు దిన పత్రిక



# మద్యం మత్తులో చిత్తు అవుతున్న కిషన్ నగర్ గ్రామం

- గ్రామంలో పరిమితికి మించి బెల్ట్ షాపులు
- మధ్యం విక్రయాలను నిలిపివేయాలని గ్రామ యువకుడు దయ్యాల శేఖర్ ధర్నా.





**వారధి న్యూస్ ,షాద్ నగర్:** పుట్టగొడుగుల్లా బెల్ట్ షాప్ లు విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ ... తాగినోడుకి తాగినంత...మద్యం మస్తుగా దొరుకుతున్నది. ఏటు చూసిన ఏ సందులో చూసినా పరిమితికి మించి బెల్టుషాపులు ఉన్నాయని... దీంతో పేద మధ్య తరగతి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని గ్రామ యువకుడు దయ్యాల శేఖర్ అవేదన వ్యక్తం చేశారు. గ్రామ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ముందు టెంట్ ఏర్పాటు చేసుకొని మధ్యం విక్రయాలను నిలిపివేయాలని ప్లాకార్డులతో నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... విద్యాబుద్ధులు నేర్పే పాఠశాలలను సైతం మందుబాబులు అడ్డాలుగా మార్చుకుంటున్నారని గత రెండు రోజుల క్రితం పాఠశాలలో మద్యం సేవించి కాళీ సీసాలను పగలగొట్టడంతో పాఠశాల ఆవరణ ప్రాంతం ప్రమాదకరంగా తయారయిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు జరిగిన సంఘటనను పరిశీలించి గ్రామంలోని పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఉదయం 4 నుంచి లేచిన మొదలు నుంచి రాత్రి 11 వరకు పడుకునే దాకా ఏ సమయంలో అయినా మద్యం దొరకడం తో చాలా మంది యువత మద్యానికి బానిసలుగా తయారవుతున్నారు. గ్రామంలో కూలి పనులు చేసుకొని జీవనం గడిపే రైతులు మద్యం ఏరులై పారడంతో మద్యానికి అలవాటు పడి అనారోగ్యాల బారిన పడుతూ కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. మద్యం అమ్మకాలతో 3 పువ్వులు 6 కాయలుగా కొనసాగుతుంది. కాని ప్రజల ప్రాణాలు కోల్పోతే మాకెందుకులే అనే రీతలో వ్యాపారదారులు వ్యాహరిస్తున్నరు. సమయపాలన లేకుండా ఇష్టానుసారంగా విక్రయిస్తుండడంతో గ్రామస్తులు తీవ్రంగా మండిపడుతున్నారు. దీంతో ఇటీవల కాలంలో చాలామంది అనారోగ్య పాలయ్యారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పల్లెల్లో విస్తృతంగా పెరిగిన బెల్టు షాపులు మీద నిఘా పెట్టి వాటిని కట్టడి చేయాల్సిన పోలీస్ ఆబ్కారీ శాఖ అధికారులు బెల్టు షాపుల వైపు కనీసం కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.కాయ కష్టం చేసుకుని బ్రతికే పేద కుటుంబాల్లో మద్యం చిచ్చు పెడుతుందని అని మంచి నీరు అయిన దొరకడం కష్టం కావచ్చు కానీ మద్యం మాత్రం దొరకని ఊరు లేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. గ్రామాలలో ఇకనుండి అయినా సమయపాలన పాటించి మైనార్లకు , మద్యం సిగరెట్లు ఇవ్వకుండా చూడాలని పలువురు మహిళలు గ్రామస్తులు సూచిస్తున్న పెడచెవికి పెడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి బెల్టు షాపులను కట్టడి చేయాలని పలువురు మహిళలు అధికారులను కోరుతున్నారు.



## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ

- మేకల కీర్తి ఆధ్వర్యంలో జోరుగా సభ్యత్వ నమోదు
- ముఖ్యంగా మైనార్టీ బిజెపి పార్టీ సభ్యత్వం తీసుకుంటున్నారు
- దేశ ప్రజలు ప్రధాన మంత్రి మోడీ వైపు

**వారధి న్యూస్, హైదరాబాద్ :** సీతాఫల్మండి డివిజన్ లోని మధుర నగర్ కాలనీలో మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకురాలు మహబూబ్ నగర్ ఎంపీ అరుణ ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ మెంబర్షిప్ డ్రైవ్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా డి.కె అరుణ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద సభ్యత్వం కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని ప్రజలు అందరూ స్వచ్ఛందంగా వచ్చి సభ్యత్వాన్ని తీసుకుంటున్నారని వెల్లడించారు. ముఖ్యంగా మైనారిటీలు, మహిళలు యువత డాక్టర్లు ఇంజనీర్లు లాయర్లు పారిశ్రామివేత్తలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. దేశంలో సుపరిపాలన కావాలని మోడీ నాయకత్వంలో వికసిత్ భారత నిర్మించాలని వన్ నేషన్ వన్ ఎలక్షన్ నినాదంతో దేశాన్ని అభివృద్ధి పరచాలని ఒక బలమైన శక్తివంతమైన దేశంగా ప్రపంచ పటంలో భారతదేశం ముందుండాలని డీకే అరుణ పేర్కొన్నారు. ఇక్కడ సభ్యత్వ నమోదు కార్యక్రమం చాలా జోరుగా జరుగుతుందని ఇదే స్ఫూర్తితో ముందుకి కొనసాగించాలని నిర్వాహకురాలు మేకల కీర్తి హర్ష కిరణ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, సభ్యత్వ నమోదు సహ ఇంచార్జ్ వందే వరుణ్, మాజీ కార్పొరేటర్ మేకల సుజాత, జిల్లా సభ్యత కన్వీనర్ కనకట్ల హరి,సీతాఫల్మండి డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వర రావు, , ఓబీసీ రాష్ట్ర కోశాధికారి ఆకారం రమేష్, బౌద్ధ నగర్ డివిజన్ అధ్యక్షుడు హనుమంతు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అనిత, డివిజన్ అధ్యక్షురాలు లావణ్య, నాగరాణి, భాగ్యమ్మ, యాదమ్మ, సీనియర్ నాయకులు ఆనంద్,ప్రతాపు, ఖయ్యూం, దేవుడు కుమార్,నాగరాజు, దేవేందర్, స్వర్గం నాగేంద్ర, గణేష్, వనమాల శ్రీనివాస్, బిక్షపతి, కవితా,సౌజన్య, లతా,మేరీ,కావ్య,రెజీనా పాల్గొన్నారు.



## ఈనెల 24న నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ ,విస్డం లీగ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ జిల్లా:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన స్వేరోస్ ముఖ్య కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన నాగర్ కర్నూలు జిల్లా స్వేరోస్ ప్రెసిడెంట్ బండమీది కృష్ణ మాట్లాడుతూ రానున్న మహాత్మా గాంధీ 155వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని ప్రతి అసెంబ్లీ స్థాయిలో ఈనెల 24న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు స్వేరోస్ మరియు విస్డం లీగ్ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నామని తెలిపారు.ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాల వాడకం వలన కలిగేదుష్పరిణామాలు,నివారణ చర్యలు గురించి క్లుప్తంగా రాయాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ పోటీలో 7వ తరగతి నుంచి 10 తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చని, తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో వ్యాసం రాయవచ్చు అని తెలియజేశారు.విద్యార్థులు రాసిన వ్యాసాల నుండి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రాధాన్యం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మోహన్, జాయింట్ సెక్రెటరీ మబ్బు రాము, ప్రతినిధి బొల్లె రమేష్,సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గుడి నిర్మాణానికి భూమి విరాళం

- బెక్కరి రాంరెడ్డి

**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** మహబూబ్నగర్ పట్టణంలో గల భగీరథ కాలనీ భూలక్ష్మి నగర్ కాలనీ సమీపంలోగల తనకున్న సొంత భూమినీ గుడి నిర్మాణమునకై అక్కడున్న కాలనీవాసులకు విరాళంగా ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన కాలనీ వాసులతో మాట్లాడుతూ గుడి నిర్మాణానికై ఈ భూమిని ఇవ్వడానికి తనకు ఎటువంటి అభ్యంతరాలు లేవని ఇట్టి భూమిని కాలనీవాసులు ఎప్పుడు అడిగినా కమిటీ కానీ ఇతర వారి పేరుపై కానీ రిజిస్ట్రేషన్ చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని ఆయన కాలనీవాసులకు హామీ ఇచ్చారు మరియు గుడి నిర్మాణానికై కాలనీ వాసులు అందరూ కలిసికట్టుగా ఉండి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కాలనీవాసులు సూచనలు ఇచ్చారు అదేవిధంగా కాలనీవాసులకు ఎప్పుడు ఏ విధమైన సమస్యల గురించి లేదా ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై నిర్ణయం తీసుకుంటే అందుకుగాను నేను నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తాన ని ఈ సందర్భంగా ఆయన కాలనీవాసులకు తెలియజేశారు.



## జె కె ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత భోజనం విజయవంతం

**వారధి న్యూస్, మహబూబ్ నగర్ :** నవాబ్ పేట్ మండల కేంద్రంలో సంతకు వచ్చే ప్రజల కోసం J.K. ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన మూడవ వారం ఉచిత భోజన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రముఖులు వి. నరసింహ చారి (మండల కాంగ్రెస్ అధ్యక్షుడు), జె కె ట్రస్టు డైరెక్టర్ సుధాకర్ చారి, కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు రఘువీర్ శర్మ, పుట్టి ఆంజనేయులు (మాజీ మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి), టంకర నిరంజన్ (మండల సీనియర్ నాయకుడు), కాంగ్రెస్ నాయకులు కమ్మరి శ్రీకాంత్ చారి, దేవరకొండ రఘు, జోగు చందు తదితరులు పాల్గొన్నారు.ఈ ఉచిత భోజన కార్యక్రమం సంతకు వచ్చే ప్రజలకు ఎంతో మద్దతు కల్పిస్తూ, భోజనాన్ని అందించడంలో ట్రస్ట్ చేసిన కృషి ప్రశంసనీయం.



## ప్రభుత్వ ఆసుపత్రిలో సత్యసాయి నిత్యాన్న ప్రసాద పంపిణీ

- ప్రతిరోజు 150 మంది రొగి సహాయకులకు ఉచిత అన్న ప్రసాద వితరణ

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా సూచించిన విధంగా నాగర్ కర్నూల్ సత్యసాయి సేవా సమితి,శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి నిత్యాన్నదానం పథకంలో భాగంగా జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రతిరోజు 150 మంది వరకు రోగి,వారి సహాయకులకు భగవాన్ సత్యసాయి అన్న ప్రసాద వితరణ ఉచితంగా చేస్తున్నట్లు కన్వీనర్ హకిం ప్రసాద్ తెలిపారు. ఆదివారం 130 మంది భోజనం స్వీకరించారని తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12:30 నుండి 2:00 వరకు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సల నిమిత్తం వచ్చిన రోగి సహాయకులకు ప్రత్యేకంగా అన్నప్రసాద పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ప్రతిరోజు సాయి భక్తులు సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిమే ఈశ్వరయ్య, సాయిప్రకాష్ మన్నేపు రెడ్డి,బొడ్డు స్వామి,ఇరువెంటి బాలయ్య,లక్ష్మణ్,సాయి భక్తులు సేవలో పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎంపికలో ముదిరాజ్ లకు అన్యాయం

**: కాంగ్రెస్ నాయకులు ఎస్.సహదేవ్**



**వారది న్యూస్, పెబ్బేరు:** పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎంపికలో ముదిరాజులకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ నాయకులు సింగనమోని సహదేవ్ ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. మండలములో అధిక సంఖ్యలో ఉన్న ముదిరాజులను కాంగ్రెస్ పార్టీ పాలకులకు గుర్తుకు రాలేదని ఆయన అన్నారు. ముదిరాజులను రాజకీయంగా ఎదగకుండా పదవులు పొందిన తర్వాత నాయకులకు గుర్తుకు రావడం లేదని అన్నారు.

**పెబ్బేరు మండలంలో**

ముదిరాజులు దాదాపుగా 20,000 ఓట్లు ఉంటాయి. అయిన ఎంఎల్ఏ కు ముదిరాజులు గుర్తుకు లేదా ముదిరాజులు మీకు ఓట్లు వేయలేదా మార్కెట్ కమిటీ ఎన్నికల్లో ఒక ముదిరాజ్ రాజు ఒక డైరెక్టర్ కూడా ఇవ్వలేదు అంటే మేము అవసరం లేదా ఇప్పుడు సమాజంలో ఒక బీసీలను అనచివేత ధోరణిలో ఎమ్మెల్యే ఉన్నారనీ అన్నారు. మండలంలోని శాఖాపూర్ గ్రామాన్ని మీరు దత్తత తీసుకుంటానని అక్కడ ఉన్న ఓటర్లు 600 మెజార్టీ ఇచ్చింద్రు అక్కడ ఒక డైరెక్టర్ కూడా ఇవ్వలేదు. మళ్ళీ శాఖాపురం గ్రామంలో బి సి లు లేరా అన్నారు. అయ్యవారిపల్లి పాతపల్లి, యాపర్ల, ఈర్లదిన్నె, బూడిదిపాడు, తిప్పాయిపల్లి గుర్తుకు రాలేదా ఆని అన్నారు. మీ చుట్టూ తిరిగే నాయకులు చెప్పుడు మాటలు మాత్రమే పట్టించుకోవడం సమన్వయం కాదు ఇలా చేస్తే మీకు మీ హోదాకు తగదు ప్రజలు అన్నీ గమనిస్తూ ఉంటారని ఆయన అన్నారు.





## ప్రైవేట్ ఉపాధ్యాయుల సేవలు మరువరానివి

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల్ల చిన్నారెడ్డి

**వారధి న్యూస్, వనపర్తి టౌన్:** ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలు మరువరానివని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల్ల చిన్నారెడ్డి అన్నారు. సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రైవేట్ "ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార" ప్రదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు తక్కువ వేతనంతో పనిచేసినప్పటికీ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం కృషి చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. అలాంటి ఉపాధ్యాయులను సన్మానించడం శంకర్ గౌడ్ చేసిన అభినందనీయ కృషిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని రేడియంట్ పాఠశాల డైరెక్టర్ దేశ్ రాములు సౌజన్యంతో నిర్వహించడం ప్రశంసనీయమని వివరించారు. మాజీ జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యార్థులకు చిన్నప్పటి నుండే సాంకేతిక విజ్ఞానంపై ఆసక్తిని కలిగించి వారి భవిష్యత్తును మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 100 మంది ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్, బి. కృష్ణ, డి.సి.ఇ.బి. జిల్లా కార్యదర్శి సూర చంద్రశేఖర్, గణేష్ కుమార్, శుభలక్ష్మి, బైరోజు చంద్రశేఖర్, కందూరు నారాయణ రెడ్డి, బండారు శ్రీనివాస్, సత్తార్, డివి వి ఎస్ నారాయణ, గంధం నాగరాజు, కె. వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లాలో పిడుగుపాటుకు అక్క మృతి

- చెల్లెలుకు తీవ్ర గాయాలు



**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** నాగర్ కర్నూల్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది ఆదివారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలోని మమ్మాయిపల్లి శివారులో పిడుగుపాటుకు మహిళా మృతి చెందగా, చెల్లెలు తీవ్రంగా గాయాల పాలైన ఘటన కలకలం రేపింది. స్థానికులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మమ్మాయిపల్లి గ్రామానికి చెందిన అక్క చెల్లెలు నీలమ్మ, నాగేంద్రమ్మ బర్రెలను మేపుతుండగా ఆదివారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి పిడుగు పడి నీలమ్మ అక్కడికక్కడే మృతిచెందగా తీవ్రంగా గాయపడిన చెల్లెలు నాగేంద్రమ్మ కు తీవ్ర గాయాలు కాగా ఆమెను సమీప ఆసుపత్రికి తరలించారు. దీంతో మా అమ్మాయి పల్లి గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి పేదరికంలో పుట్టి జీవనం సాగిస్తున్న వారిపై పిడుగు పడి మృతి చెందడంతో ఆ కుటుంబం సౌఖ సంద్రంలో మునిగింది. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈమెరకు బిజినపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.



## అసలే మూలమలుపు.... ఆపై 6 ఫీట్ల రోడ్డు కబ్జా

- నిద్ర వ్యవస్థలో ఆర్ అండ్ బి అధికారులు

**వారధి న్యూస్,షాద్ నగర్:** ఫరూఖ్ నగర్ మండలం బుచ్చిగూడ చౌరస్తాలో ప్రమాదకరంగా మూలమలుపు ఉంది. దీంతో పదుల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలు గతంలో చోటు చేసుకున్నాయి.రోడ్డు విస్తరణ 35 ఫిట్ల వరకు పెంచి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేశారు. కానీ బుచ్చిగూడెం గ్రామ చౌరస్తాలో 35 ఫీట్ల రోడ్డులో 6 ఫీట్ల వరకు కబ్జాకు గురైంది. మూలమలుపు ప్రమాదకరంగా ఉండడంతో రోడ్డు విస్తరణ తగ్గడంతో ద్విచక్ర వాహనాలు పెద్ద తరహా వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నారు. గతంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అధికారులపై వాహనదారులు ప్రజలు ఆ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని కబ్జాకు గురైన ప్రభుత్వ రోడ్డును పరిరక్షించాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com



# 3 నుండి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- విజయవంతనికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి.
- ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బిల్ల కంటి హరిబాబు.



**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సెప్టెంబర్ 3 నుండి నిర్వహించే 54వ తేదీ శరన్నవ రాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిల్ల కంటి హరిబాబు కోరారు ఆదివారం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆభరణలో ఆర్య వైశ్య మహిళా సిండికేట్ సభ్యులతో నిర్వహించిన సమావేశానికి ఉత్సవ కమిటీ సభ్యులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహించే దసరా ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. 3న జిల్లా కేంద్రంలోని మార్కెట్ శివాలయం నుండి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు ఆర్యవైశ్య సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తొమ్మిది రోజులపాటు ఆలయంలో అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక పూజలు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని మూడున నిర్వహించే శోభాయాత్ర అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లను చేపట్టడం జరుగుతుందని వివరించారు. అమ్మవారిని 3న బాల త్రిపుర సుందరి 4న మహాలక్ష్మి 5న గాయత్రి మాత 6న అన్నపూర్ణాదేవి 7న లలితాదేవి 8న కాత్యాయని 9న సరస్వతీదేవి 10న దుర్గాదేవి 11న మహిషాసుర మర్దిని 12న రాజరాజేశ్వరి మాతగా అలంకరించడం జరుగుతుందని వివరించారు. ప్రతిరోజు ఆలయ ఆవరణలో అన్న ప్రసాద వితరణతో పాటు సాయంకాల పూజా కార్యక్రమాలు అనంతరం అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. పూజా కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు కొట్ర బలరాముడు సూరంపల్లి రాధాకృష్ణ డివి నారాయణ హకీం కిషోర్ నీలకంఠం సోమిశెట్టి శేఖర్ కంచర్ల శ్యామ్ భరత్ నందు తో పాటు మహిళా సభ్యులు పాల్గొన్నారు




## సీతారామ్ ఏచూరి గొప్ప విలువలు గల నాయకుడు

- రాష్ట్ర ప్రణాళిక మండలి ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి

**వారధి న్యూస్, వనపర్తి:** స్వర్గీయ సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి దేశ రాజకీయాలలో గొప్ప విలువలు గల నాయకుడని రాష్ట్ర ప్రణాళిక మండలి ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన సీతారామ్ ఏచూరి సంస్మరణ సభలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.సభలో, సీతారామ్ ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ, సీతారామ్ ఏచూరి తెలుగువారైనప్పటికీ జాతీయ రాజకీయాలలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని, క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి జబ్బార్, ఎస్. వినయ్ కుమార్, డాక్టర్ మురళీధర్, పి. అంజనేయులు, విజయ రాములు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి. కృష్ణ, జి. బుచ్చయ్య, నందిమల్ల యాదయ్య, రాగి వేణు, కోళ్ల వెంకటేష్, నగేష్, దాసరాజు భాస్కర్, డి. కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు

- హర్షం వ్యక్తం చేసిన సాహితీ కళా వేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్



**వారధి న్యూస్, వనపర్తి టౌన్:** తెలంగాణ వైతాళికుడు, వనపర్తి తొలి శాసనసభ్యుడు సురవరం ప్రతాపరెడ్డి గారి పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి కేటాయించిన రాష్ట్ర కేబినెట్ నిర్ణయానికి సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మరియు ఇతర కవులు, కళాకారులు, ఉపాధ్యాయులు, సాహిత్యవేత్తలు అభినందనలు తెలియజేశారు.సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ సాంఘీక జీవనానికి పునాది వేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి అని, గోల్కొండ పత్రిక ద్వార తెలంగాణ ఉనికిని చాటిన గొప్ప నాయకుడు అని శంకర్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం సముచితమైనదని, ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలోని సాహితీ సంఘాలు మరియు వనపర్తి సాహితీ కళా వేదిక ప్రభుత్వానికి విన్నతిపత్రం పంపించినట్లు తెలిపారు. ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డా. చిన్నారెడ్డికి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## కిరాణా దుకాణంలో చైన్ స్నాచింగ్

**వారధి న్యూస్, కుల్కచర్ల:** కుల్కచర్ల మండల కేంద్రంలోని వీరభద్ర కిరాణా జనరల్ దుకాణంలో ఆదివారం ఉదయం చైన్ స్నాచర్లు హల్ చల్ చేశారు.ఉదయం 9:15 గంటలకు ఇద్దరు వ్యక్తులు స్కూటీపై వచ్చి, దుకాణంలో ఉన్న మహిళను రెండు సిగరెట్లు ఇవ్వమని కోరారు. ఆమె సిగరెట్లు ఇస్తున్న క్రమంలో, నిందితులు ఆమె మెడలో ఉన్న 5 తులాల బంగారం గొలుసును ఆపాదించడానికి ప్రయత్నించారు.అయితే, మహిళ గట్టిగా కేకలు వేయడంతో, నిందితులు అక్కడి నుంచి హుటాహుటిన పారిపోయారు. అనంతరం ఆమె స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.మొత్తం ఘటనకు సంబంధించిన సిసి ఫుటేజ్ పరిశీలించడంతో, ఎస్సై అన్వేష్ రెడ్డి త్వరలోనే నిందితులను పట్టుకుంటామని తెలిపారు.



## ఉచిత మెగా వైద్య శిబిరం

**వారధి న్యూస్, కూకట్ పల్లి:** ప్రజల శాంతి భద్రత కోసం నిత్యం కష్టపడే పోలీసుల ఆరోగ్యానికి దోహదం చేయడానికి రాందేవ్ రావు ఆసుపత్రి యాజమాన్యం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం, బాలానగర్ డివిజన్ లోని ఎనిమిది పోలీసు స్టేషన్ల సిబ్బందికి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా, పోలీసుల కోసం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆసుపత్రి యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. రాందేవ్ రావు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ, పోలీసుల ఆరోగ్య భద్రత కోసం ఈ శిబిరాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబు మాట్లాడుతూ, కరోనా సమయంలో పోలీసులు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, వారిని ఆదుకునే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని చెప్పారు.ఈ మెగా వైద్య శిబిరంలో అల్లాపూర్, సనత్ నగర్, బాలానగర్, కూకట్ పల్లి, కె.పి.హెచ్.బి, జీడిమెట్ల, బాచుపల్లి, జగద్గిరిగుట్ట స్టేషన్లలోని పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఇన్‌స్పెక్టర్ కే. ముత్తు, ఇతర ఇన్‌స్పెక్టర్లు, పోలీసులు పాల్గొన్నారు.



## విద్యార్థినిని సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి

**వారధి న్యూస్, వనపర్తి:** ఇటీవల జరిగిన ఆలిండియా ఎన్‌సిసి మ్యాప్ రీడింగ్‌లో రెండో ర్యాంకు సాధించి సిల్వర్ మెడల్ గెలుచుకున్న వనపర్తి టీఆర్ఎస్ నాయకురాలు సాయి లీల, శ్రీనివాసులు కుమార్తె గోమతిని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సన్మానించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో విద్యార్థిని గోమతిని శాలువాతో సన్మానించి, మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువులలో మరియు ఆటలలో రాణించాలని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, నందిమల్ల అశోక్, రఘు వర్ధన్ రెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, గౌడ్ నాయక్, పరంజ్యోతి, ఇమ్రాన్, సయ్యద్ జమీల్, సూర్యవంశం గిరి, జోహాబు హుస్సేన్, ఆరీఫ్, సునీల్ వాల్మీకి, చిట్యాల రాము, కార్తీక్, తోట శీను తదితరులు పాల్గొన్నారు.



## యువతతోనే సమాజ మార్పు

- మంత్రి జూపల్లి



**వారధి న్యూస్, రంగారెడ్డి:** యువతతోనే సమాజంలో మార్పు సాధ్యమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని కన్హా శాంతి వనంలో జరుగుతున్న అంతర్జాతీయ యువ సమ్మేళనంలో మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగించారు. ఈ యువ సమ్మేళనానికి ప్రపంచ వ్యాప్తంగా యువత పెద్ద సంఖ్యలో హాజరుకావడం గొప్ప విషయమని జూపల్లి అభిప్రాయపడ్డారు. "మానవత్వం, దయ, సమానత్వం వంటి గుణాలు ప్రతి యువతిలో అభివృద్ధి చెందాలి" అని పేర్కొన్నారు. సమాజంలో ఎదురయ్యే సమస్యలకు మనుషుల ఆలోచనలే కారణమని, మెడిటేషన్, యోగా వంటి సాధనల ద్వారా మానసిక ప్రశాంతతను పొందుతూ మంచి ఆలోచనలకు దారితీయవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్, రాంచంద్ర మిషన్ సంస్థ అధ్యక్షుడు గురూజీ కమలేష్ పటేల్ దాజీ, ప్రపంచ బ్యాంక్ ఉపాధ్యక్షులు మార్టిన్ రైజర్ తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణవేణి చెరుకు రైతు సంఘం
## మస్తీపురం నూతన గ్రామ కమిటీ ఏర్పాటు

**వారధి న్యూస్, అమరచింత:** ఈ నెల 22న మండల పరిధిలోని మస్తీపురం గ్రామంలో హైస్కూల్ నందు ఆదివారం కృష్ణవేణి చెరుకు రైతు సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కే. రాజన్న, ఉపాధ్యక్షుడు వాసారెడ్డి, సహాయ కార్యదర్శి జీ. రవి, కే. నారాయణ, మరియు కమిటీ సభ్యులు చంద్రసేనారెడ్డి, భగవంతురెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బి. రాజు ముఖ్య వక్తలుగా హాజరయ్యారు.సమావేశంలో మస్తీపురం గ్రామ కమిటీకి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో శ్రీకాంత్ నంగి అధ్యక్షుడిగా, రాజేందర్ జి, మురళీధర్ ఉపాధ్యక్షులుగా, శివారెడ్డి కోశాధికారిగా, మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా, కే. రాజేష్, ఏ. గోవర్ధన్ సహాయ కార్యదర్శులుగా ఎన్నుకోబడ్డారు.కమిటీ తీర్మానాల్లో చెరుకు రైతుల సమస్యలపై ముఖ్య అంశాలు చర్చించబడింది. కటింగ్, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులను తగ్గించాలనే ఉద్దేశ్యంతో చెరుకు ధరను టన్నుకు 3500 లేదా గిట్టుబాటు ధర 4800 ఇవ్వాలని కోరారు. రైతులను గ్రూపులుగా ఏర్పరచి యాజమాన్యంతో చర్చల ద్వారా నిర్ణయాలు తీసుకోవాలని, అధిక దిగుబడికి అనుకూల విత్తనాన్ని అందించాలని తీర్మానించారు. చెరుకు డబ్బులను 45 రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ చేయాలనే డిమాండ్‌తో కమిటీ తీర్మానాలను సమర్పించింది.ఈ సమావేశం ద్వారా రైతుల అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, చెరుకు అభివృద్ధికి కృషి చేయాలని మస్తీపురం గ్రామ కమిటీ అభ్యర్థించింది.



## గోపాలపేటలో పిడుగు మూగ జీవాలు మృతి

**వారధి న్యూస్, గోపాలపేట:** మండలం లోని బుద్దారం గ్రామ సమీపంలోని పాటిగడ్డ తండా దారిలో ఆదివారం మధ్యాహ్నం కురిసిన వానతో ఒక్కసారిగా పడిన పిడుగుతో 4 గొర్రెలు, 2 మేకలు మృతి చెందాయి. చిక్కొండ్ర నారాయణకు చెందిన గొర్రెలు, చిక్కొండ్ర నాగేంద్రంకు చెందిన మేకలు వర్షానికి చెట్టు కింద ఆశ్రయం తీసుకోవడంతో ఈ ప్రమాదం జరిగింది.ఈ ఘటనతో దాదాపు 90 వేల రూపాయలు నష్టం జరిగిందని బాధితులు వాపోయారు. తమకు ప్రభుత్వ పరిహారం అందించాల్సిందిగా వారు కోరుతున్నారు.



## మర్డర్ కేసులో సాక్షిని హత్య చేసిన నిందితులు అరెస్ట్

**వారధి న్యూస్, కుషాయిగూడ:** 2018లో జరిగిన ఓ మర్డర్ కేసులో సాక్షిగా ఉన్న వ్యక్తిని కొట్టి చంపిన నిందితులను కుషాయిగూడ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.సీఐ అంజయ్య తెలిపారు ఈ కేసులో కందిగూడకు చెందిన శ్రవణ్ అలియాస్ లల్లు నిందితుడు. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగి ఉన్న మర్డర్ కేసులో జోసెఫ్ బెనర్జీ ప్రత్యేక సాక్షిగా ఉన్నాడు. ఈ నెల 19వ తేదీన జోసెఫ్ శ్రవణ్ ఇంటికి వెళ్లి డబ్బులు కావాలని గొడవ చేశాడు. శ్రవణ్, జోసెఫ్ తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్తే శిక్ష పడే అవకాశముందని భావించి, అతన్ని చంపాలని ప్రణాళిక రచించాడు. శ్రవణ్ తన మిత్రులతో కలిసి జోసెఫ్‌ను కర్రలతో కొట్టి చంపి, మృతదేహాన్ని స్థానిక స్మశాన వాటికలో పడేసినట్టు సమాచారం.ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టిన పోలీసులు పరారీలో ఉన్న నిందితులను అరెస్టు చేసి చర్లపల్లి జైలుకు తరలించారు. నిందితుల్లో శ్రవణ్ అలియాస్ లల్లు, కృష్ణారెడ్డి, షేక్ గౌస్, మహమ్మద్ గౌస్ అలియాస్ అమీర్, బి శశాంత్ ఉన్నారు.



## స్వచ్ఛమైన రాజకీయాల కొరకు యువతను ప్రోత్సహించాలి

- తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్

**వారధి న్యూస్, చివ్వెంల:** ప్రజాస్వామ్య ప్రక్రియను పరిహాసం చేస్తూ, డబ్బులు మరియు మద్యం పంపిణీతో ఎన్నికల జాతరలు నిర్వహిస్తున్నారని, ఈ అవినీతితో కూడుకున్న ఎన్నికల రాజకీయాలను ప్రక్షాళన చేయుట కొరకు జన సమితి పార్టీని స్థాపించటం జరిగిందని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ అన్నారు.ఆదివారం చివ్వెంల మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి పార్టీ పీనరీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, అక్రమ మార్గాల్లో డబ్బులు సంపాదించి, ఎన్నికల్లో ఖర్చు చేయడం లక్ష్యంగా పనిచేస్తున్న సాంప్రదాయక రాజకీయ నాయకత్వాన్ని పక్కకు తప్పించి, స్వచ్ఛమైన రాజకీయాల కొరకు యువతను ప్రోత్సహించాలని సూచించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చదువుకున్న యువకులను ప్రోత్సహించి, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధం కావాలని పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధనతో పాటు సామాజిక ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మాణం కొరకు కోదండరాం నాయకత్వంలో ముందుకు సాగాలని ఆయన కోరారు.ఈ ప్లీనరీలో మండల పార్టీ అధ్యక్షులుగా ధరావత్ సుమన్, ఉపాధ్యక్షులుగా బలుగురు గోపి, కార్యదర్శిగా జగన్ యాదవ్, రైతు జన సమితి మండల అధ్యక్షులుగా మూడు మన్సూర్, యువజన సమితి మండల అధ్యక్షునిగా రెడ్యానాయక్లను ఎన్నుకున్నారుఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎర్ర వీరన్న, ఇతర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వారధి న్యూస్, బీబీనగర్:** బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19992000 బ్యాచ్ కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా, తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, వసుంధర, సత్తిరెడ్డి, శ్రీనివాస్ లను శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో మొరిగాడి బాలరాజు గౌడ్, చెరుకు భాస్కర్ గౌడ్, శివ శంకర్, సంజీవ రెడ్డి, కొండల్ రెడ్డి, శ్రీరాములు, శ్రీకాంత్, శ్రీశైలం, బాలరాజు, జెల్లి రాజు, వెంకటేష్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం స్పందించాలి

**వారధి న్యూస్, సూర్యాపేట:**తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్య గౌడ్, ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా ముఖ్య నాయకుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కళాకారులను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా, సమాజాన్ని చైతన్య పరచడంలో కళాకారుల పాత్ర చాలా ముఖ్యమని, అయితే వారు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారని చెప్పారు. భవిష్యత్తుకు నాటకాలపై ఆసక్తిని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శిక్షణలు ఇవ్వాలని పుల్లయ్య గౌడ్ సూచించారు. అంతేకాకుండా, కళాకారులకు ఇళ్లు, వృద్ధ కళాకారులకు పింఛన్లు అందించాలన్నారు. జిల్లా కేంద్రంలో కళాకారుల భవనం నిర్మాణం కూడా కోరారు. త్వరలో పట్టణ గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు గౌడ్, కోశాధికారి సంగమేశ్వర ప్రసాద్, గౌరవ అధ్యక్షుడు తాడూరు లింగయ్య, ఉపాధ్యక్షులు సా ముల మట్టారెడ్డి, బాసంపల్లి యాదగిరి, రాంబాబు, సహాయ కార్యదర్శి దాచేపల్లి లక్ష్మి, భోగాల సంజీవరెడ్డి, మరియు ఇతర ముఖ్య వ్యక్తులు పాల్గొన్నారు.

## చిమనగుంటపల్లిలో పిడుగుపాటుకు మహిళ మృతి



**వారధి న్యూస్, వనపర్తి:**వనపర్తి మండలం చిమన గుంట పల్లిలో శనివారం పిడుగుపాటుకు గొర్రెల కాపరి గౌడికాడి పద్మ (40) మృతి చెందారు. పద్మ, చిమన గుంటపల్లిబుద్ధారం మధ్య ఉన్న నల్ల గుట్టకు తన గొర్రెలను మేపడానికి వెళ్లింది. సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఉరుములతో కూడిన వర్షం పడింది. ఈ క్రమంలో పిడుగు ఆమెపై పడటంతో ఆమె అక్కడికక్కడే మరణించింది.ఆమెకు భర్త యాదయ్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులకు సమాచారం అందించడంతో వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించారు. పిడుగుపాటుతోనే పద్మ మృతి చెందినట్లు ఆయన ధ్రువీకరించారు.




## యువ రైతు గెడం ప్రభాకర్ కి అభినందన..

- **రైతు సాయంగా 10,000 రూపాయలు విరాళం**

**వారాధి, మంచిర్యాల జిల్లా:** లోకరి గ్రామ యువ రైతు గెడం ప్రభాకర్‌ను మంత్రి సీతక్క ఆదివారం జిల్లా పర్యటనలో అభినందించారు. ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రైతు రుణమాఫీ పథకం ద్వారా వచ్చిన లక్ష రూపాయలలోనుంచి, ఇటీవల భారీ వర్షాల కారణంగా నష్టపోయిన వారికి 10,000 రూపాయలు విరాళంగా అందించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రభాకర్, అకాల వర్షాల వల్ల రాష్ట్ర ప్రజలు సర్వస్వం కోల్పోయారని బాధపడుతున్నానని చెప్పారు. ఆయన మరింతగా, విపత్తుల సమయంలో సహాయపడాలనే మనోభావాన్ని కలిగించడం చాలా ముఖ్యమని స్పష్టం చేశారు.మంత్రి సీతక్క, ఇక్కడ అందించిన అభిప్రాయాన్ని మద్దతు తెలుపుతూ, త్వరలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం లోకరి గ్రామం నుండి ప్రారంభించాలని ప్రస్తావించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి, ఎమ్మెల్యే భొజ్జు పటేల్, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





# ఆలయ అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్

*** యాదగిరిగుట్టలో మంత్రులు వ్యాఖ్యలు..**

**వారధి న్యూస్, భువనగిరి:**గత ప్రభుత్వం యాదాద్రి ఆలయ అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేసి, భక్తులను దూరం చేసిందని ఆరోపించారు.ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో ఆదివారం తెలంగాణ వ్యవసాయ సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా, వారు యాదగిరిగుట్ట దేవాలయ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం గత సాంప్రదాయాలను కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో యాదగిరిగుట్ట ఆలయాన్ని ఆధునికీకరించేందుకు చర్యలు చేపట్టనున్నట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో, అధికారులు, వేద పండితులు ఆలయ సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు. మంత్రులకు, ఎంపీకి బీర్ల ఐలయ్య నాయకత్వంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పై మాట్లాడే నైతిక అర్హత నిరంజన్ రెడ్డి కి లేదు..



**వారధి న్యూస్, వనపర్తి టౌన్ :**రైతు రుణమాఫీ గురించి మాట్లాడే నైతిక అర్హత నిరంజన్ రెడ్డికి లేదని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి తూడి అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు 10,000 రూపాయల పరిహారం ఇచ్చామని చెబుతూ మోసం చేసిన మీలాంటి వాళ్ల మాటలు హాస్యాస్పదమని ఆయన విమర్శించారు. రూ.8,500 కోట్ల రుణమాఫీ నిధులు ఎగ్గొట్టిన తర్వాత మీరు ఈ విధంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు."బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ సరిగ్గా ఎందుకు చేయలేదనే ప్రశ్నకు సమాధానం చెప్పాలని, ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదని, 31 వేల కోట్లతో 22 లక్షల మంది రైతుల ఖాతాల్లో 18 వేల కోట్ల రూపాయలు జమ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యం అని ఆయన తెలిపారు."రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. మీ 10 ఏళ్ల పాలనలో రైతులకు ఎప్పుడూ రుణమాఫీ కాలేదని మీరు నిరూపించండి. వ్యవసాయ శాఖ మంత్రిగా మీరు ఏమి చేశారు? ఇప్పుడు హెరిటేజ్ కంపెనీ గురించి మాట్లాడటం విడ్డూరం అని అన్నారు."రైతు బీమా విషయంలో మీ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఏకైక రాష్ట్రంగా మారిందని, మేము అతి త్వరలో రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వబోతున్నామని ఆయన తెలిపారు."కాంగ్రెస్ అంటేనే రైతుల కోసం పనిచేసే ప్రభుత్వం. ఈ తప్పుడు ప్రచారాలు ఇక మానుకోవాలని హితవు పలికారు.




## ప్రజాసంక్షేమం కోసం కె.సి.ఆర్ నాయకత్వాన్ని బలపరుదాం

- **వనపర్తి నియోజకవర్గ బి.ఆర్.ఎస్ నాయకుల, ప్రజాప్రతినిధుల ఆత్మీయసమ్మేళనంలో మాజీ మంత్రి సింగిరెడ్డి**

**వారధి న్యూస్, వనపర్తి:**ప్రజాసంక్షేమం కోసం కె.సి.ఆర్ నాయకత్వాన్ని బలపరచాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం జరిగిన బి.ఆర్.ఎస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, ప్రజాసమస్యలపై పోరాడే నాయకులే ప్రజాదరణ పొందుతారన్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 60 లక్షల మంది రైతుల రుణాలు తీసుకున్నందుకు 40 లక్షలే మంజూరు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.నిరంజన్ రెడ్డి, రైతు బంధు, కళ్యాణ లక్ష్మి వంటి ముఖ్యమైన హామీలకు కాంగ్రెస్ మోసపూరితంగా వ్యతిరేకిస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంలో ఫైర్ స్టేషన్ అవసరాన్ని ప్రస్తావించారు.అవసరమైన సమయంలో సరిగ్గా స్పందించకపోతే, ప్రజలకు నష్టమే జరుగుతుందని చెప్పారు. సమావేశంలో జి యంలో సరిగ్గా స్పందించకపోతే, ప్రజలకు నష్టమే జరుగుతుందని చెప్పారు. సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.





## మూసీ ప్రాజెక్టు గేట్లు ఓపెన్

- **వరదలో చిక్కుకున్న కూలీలు**

**వారధి న్యూస్, సూర్యాపేట:**మూసీ ప్రాజెక్టు గేట్లు ఓపెన్ చేయడంలో అధికారులు నిర్లక్ష్యంతో ప్రాణాలకు ప్రమాదం కలిగించారని సమాచారం. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టుకు చేరిన వరదతో, అధికారులు ముందస్తు ప్రణాళిక లేకుండా కేవలం సైరన్ మోగించి మూడు గేట్లను ఓపెన్ చేయడంతో కూలీలు ఇబ్బందులు పడ్డారు.భీమారం సమీపంలోని కూలీలు, పశువులను మేపుతున్న సమయంలో సైరన్ వినపడకపోవడంతో, వారిలో కొందరు వరదలో చిక్కుకుపోయారు. దీంతో, 20 పశువులు నీటిలో కొట్టుకుపోయాయని సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని, వరదలో చిక్కుకున్న కూలీలను రెస్క్యూ చేయడానికి చర్యలు చేపట్టారు. జేసీబీ సాయంతో కూలీలను బయటకు తీసుకువస్తున్నారు. ప్రస్తుతం, గంగయ్య మరియు బాలయ్య అనే రెండు వ్యక్తులు నీటి మధ్యలో చిక్కుకుపోయినట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ ఘటనపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## కామ్రేడ్ సీతారాం ఏచూరి ఘనంగా నివాళులు

**వారధి న్యూస్, వనపర్తి టౌన్:**సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) ఇటీవల ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న సమయంలో కన్నుమూశారు. ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ కారణంగా ఆయన మరణం, రాజకీయ రంగంలో పెద్ద హీనతను కలిగించింది. ఆయన రాజ్యసభలో సుదీర్ఘకాలం పనిచేసి, సీపీఎం పట్ల కట్టుబడిన నాయకుడిగా గుర్తించబడ్డారు. ఆయన మరణంతో పార్టీకి తీవ్ర నష్టమైంది. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, ఈ సంఘటనపై టీయూ డబ్ల్యూ జె (ఐ జె యూ) రాష్ట్ర కార్యదర్శి జి. మధు కామ్రేడ్ సీతారాం ఏచూరి ఘనంగా నివాళులు



## కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో ముత్యాలరావు కుటుంబం

- **నష్టపోయిన సంఘటనపై సిపిఐ ఎంఎల్ పార్టీ పరిచయం**


**వారధి న్యూస్, చర్ల:** మండలంలోని లింగాపురం గ్రామంలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాకర్ల ముత్యాలరావు గడ్డిగుడిసె నాశనం అయింది. ఈ కుటుంబానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ చర్ల కార్యదర్శి ముసలి సతీష్ పరామర్శించి నిత్యావసర సరుకులు అందించారు.సరైన పునరావాసానికి ప్రభుత్వాలు, అధికారులు, ప్రజల నుంచి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. భద్రాచలం శాసనసభ్యులు ముత్యాలరావు కుటుంబానికి అయిదు లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ముసలి సతీష్ సూచించారు.అదే సమయంలో, చర్ల మండలానికి ఫైర్ స్టేషన్ ఏర్పాటుపై తమ ఆందోళనలను వ్యక్తం చేశారు. త్వరలో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి చర్యలు తీసుకోకపోతే, ప్రభుత్వ అధికారుల ఇళ్లను ముట్టడించే ప్రజా ఉద్యమాలను ప్రారంభిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాముల అమరావతి, బండారు రామకృష్ణ, తడికల నరేష్, మరియు మరిన్ని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలకు అందుబాటులో ఉంటా

- **ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**

**వారధి న్యూస్,కుత్బుల్లాపూర్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతినిత్యం అందుబాటులో ఉంటానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. ఆదివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఆయనను కలుసుకుని పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందించారు.ఈ సందర్భంగా, ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, నియోజకవర్గంలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.



# రష్మికలో ఈ కొత్త కోణం చూశారా?

పుష్పలో శ్రీవల్లిని, గీత గోవిందంలో గీతను అంత తేలిగ్గా మర్చిపోగలరా? అలాగే ఇప్పుడు మిలన్ ఫ్యాషన్ వీక్ 2024లో రష్మిక మందన లుక్స్ ని మర్చిపోవడం కూడా కుదరదు. ఇదిగో అందుకు ఎగ్జాంపుల్ ఈ కొత్త ట్రెండీ లుక్. కావాలంటే మీరే చూడండి. రష్మికను ఇలా కొత్తగా ట్రెండీగా చూడడం ఇదే మొదటి సారి కాకపోవచ్చు.. కానీ ఈసారి తనలో రెబలిజం హద్దుమీరింది. పాశ్చాత్యధోరణి పరాకాష్టలో కనిపిస్తోంది. అయితే దీనికి కారణం లేకపోలేదు. అది డిజైన్ చేసింది పాశ్చాత్య డిజైనర్ కాబట్టి.. అందుకు సంబంధించిన మూలాలు ఈ డిజైనర్ డ్రెస్ లో ఉన్నాయి. ! రష్మిక మందన్న మిలన్‌లో ప్రజలకు మత్తెక్కిస్తోంది. అక్కడ ఫ్యాషన్ ఈవెంట్లలో ఈ భామ చాలా సరదాగా గడుపుతోంది. శనివారం మిలన్ ఫ్యాషన్ వీక్ ఆఫ్టర్ పార్టీకి రష్మిక హాజరయ్యారు. ఈ సందర్భంగా రష్మిక ధరించిన స్పెషల్ డ్రెస్ ఈవెంట్ కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అందరిలోను రష్మిక షో స్టాపర్ గా నిలిచింది. ఇంతకీ దీనిని డిజైన్ చేసినది ఎవరు? అంటే రష్మికతో పాటు ఫోటోల్లో కనిపించిన ఇటాలియన్ ఫ్యాషన్ డిజైనర్ `దోనాటెల్లా వెర్సాస్`. వెర్సాస్ ప్రస్తుత చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ అయిన దోనాటెల్లా, రష్మిక సహా ప్రపంచం నలుమూలల నుండి ప్రముఖులు ఈ ఆఫ్టర్ పార్టీలో పాల్గొనగా.. స్పాట్ లో రష్మిక హైలైట్ అయింది. రష్మిక అద్భుతమైన ఐవరీ బ్లేజర్ డ్రెస్, గ్లామ్ మేకప్‌లో కనిపించింది. దోనాటెల్లా తన ప్రక్కనే ఉండి నవ్వుతూ పోజులిచ్చింది. షేర్ అయిన ఫోటోల రంగులరాట్నంలో హ్యుంజిన్, నార్మానీ, జిగి హడిడ్, గియాకోమో జార్జియో, బీట్రైస్ వెండ్రామిన్, నవా మౌ , డెనిస్ కాపెజ్జా, జీన్ గల్లాఘర్ లాంటి ప్రముఖులు ఉన్నారు. దోనాటెల్లా టైమ్‌లైన్‌లో రష్మిక పోస్ట్ ని చూసి దక్షిణాది సినీప్రియులు సంతోషించారు. ``నేను ఆమెకు అభిమానిని కాదు కానీ తన గురించి చాలా గర్వపడుతున్నాను. ఆమె ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చింది. మోడలింగ్ చేసింది.. సినిమాల్లో నటించడానికి ప్రయత్నించింది. చాలా అనవసరమైన ద్వేషాన్ని ఎదుర్కొంది. కానీ ఆమె పట్టించుకోలేదు. చాలా భాషలు నేర్చుకుంది. నటనలో కష్టపడి ఇప్పుడు ఈ స్థాయికి ఎదిగింది. అన్నింటికీ తన కష్టమే కారణం. ఆమె సాధించడానికి ఇంకా చాలా మంచి విషయాలు ఉన్నాయని అనుకుంటున్నాను. నేను ఆమెకు మంచి జరగాలని కోరుకుంటున్నాను.. అని రెడ్డిట్‌లో ఒక వ్యక్తి రాశాడు. ఈ అమ్మాయికి ఆకాశమే హద్దు...అని ఒకరు రాసారు. కొరియన్ల మధ్య భారతీయతను రష్మిక ఆవిష్కరించిందని ఒకరు ప్రశంసించారు. రష్మిక రెబలిజం హద్దు మీరుతోంది అంటూ ఒక ఫ్యాషన్ ప్రియుడు సరదాగా వ్యాఖ్యానించారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే... విక్కీ కౌశల్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చారిత్రాత్మక చిత్రం `ఛావా`లో రష్మిక కనిపించనుంది. తదుపరి ధనుష్- నాగార్జున అక్కినేనితో కలిసి `కుబేర`లోను కనిపించనుంది. ది గర్ల్‌ఫ్రెండ్ లో దీక్షిత్ శెట్టితో స్క్రీన్‌ను పంచుకుంటుంది. డిసెంబరు 6న థియేటర్లలో విడుదల కానున్న `పుష్ప: ది రూల్` సినిమా కోసం అభిమానులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# దేవర ప్రీరిలీజ్ ఈవెంట్ రద్దు..!



జూనియర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబోలో వస్తున్న మూవీ దేవర. రెండు భాగాలుగా ఈ మూవీ తెరకెక్కనున్నది. తొలిపార్ట్ ఈ నెల 27న విడుదల కానున్నది. ఈ క్రమంలో మూవీ మేకర్స్ ఆదివారం హైదరాబాద్ హైఐసీసీలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే, ప్రి రిలీజ్ ఈవెంట్‌కు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పరిమితికి మంచి అభిమానులు రావడంతో తోపులాట చోటు చేసుకున్నది. ఈవెంట్ కోసం ఏర్పాటు చేసిన వేదిక ఏమాత్రం సరిపోలేదు. ఒక్కసారిగా అభిమానులంతా లోపలికి వెళ్లేందుకు ఎగబడ్డారు. ఆరుబయటే వేలాది మంది అభిమానులు ఉండిపోయారు. మరో వైపు లోపల కార్యక్రమానికి వచ్చిన అతిథులు సైతం కూర్చునేందుకు వీలు లేకుండాపోయింది. పలువురు అభిమానులు ఏర్పాట్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఫర్నీచర్, ఇతర సామగ్రిని ధ్వంసం చేశారు. పోలీసులు వెంటనే స్పందించి.. అభిమానులను బయటకు పంపించి వేశారు. అభిమానులను అదుపు చేయడం అసాధ్యమని భావించడంతో పోలీసులు హోటల్ నిర్వాహకులు, పోలీసులు ఈవెంట్‌ని క్యాన్సిల్ చేయాలని నిర్ణయించారు. తమ అభిమాన నటీనటులను చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు నిరాశతో వెనుదిరిగారు. సరైన ఏర్పాట్లు, వసతులు కల్పించకపోవడంపై పలువురు అభిమానులు మేకర్స్‌పై మండిపడుతున్నారు. వాస్తవానికి మేకర్స్ ఈవెంట్ నిర్వహించే విషయంపై చర్చించినట్లు సమాచారం. మేకర్స్ ప్రయత్నాలు మాత్రం విఫలమయ్యాయి. అయితే, వేదిక వద్దకు చిత్రబృందం రాక ముందే పరిస్థితి ఇలా ఉంటే.. వస్తే కంట్రోల్ చేసే పరిస్థితి ఉండదని.. ఈ విషయంలో ఆలోచన చేసుకోవాలని మేకర్స్‌కు పోలీసులు స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది. దాంతో ఏం చేసేది లేక క్యాన్సిల్ చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.



# ఆస్ట్రేలియాలో 'రాబిన్‌హుడ్' షెడ్యూల్ ప్రారంభం

హీరో నితిన్ అప్ కమింగ్ యాక్షన్, హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ 'రాబిన్‌హుడ్' షూటింగ్ షెడ్యూల్ ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ప్రారంభమైంది. వెంకీ కుడుముల దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. లీడ్ పెయిర్‌తో డ్యూయెట్ సాంగ్ షూట్ ని టీమ్ ప్రారంభించింది. కృష్ణకాంత్ లిరిక్స్ తో జివి ప్రకాష్ ఆకట్టుకునే పాటను కంపోజ్ చేశారు. నితిన్, శ్రీలీల డాజ్లింగ్ కెమిస్ట్రీ హైలెట్ గా వుండబోతోంది. మెల్‌బోర్న్ లో అద్భుతమైన ప్రదేశాలలో షూట్ చేస్తున్న ఈ పాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. సాంగ్ తో పాటు బ్రహ్మాజీ, వెన్నెల కిషోర్‌తో సహా ప్రధాన నటీనటులతో కూడిన ముఖ్యమైన టాకీ పార్ట్ ని చిత్రీకరించనున్నారు. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషిస్తున్నారు. అత్యున్నత స్థాయి నిర్మాణ, సాంకేతిక విలువలతో నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి సినిమాటోగ్రఫీ సాయి శ్రీరామ్. ఎడిటింగ్ కోటి, ఆర్ట్ డైరెక్షన్ రామ్ కుమార్.